T/AP/2025/1017/2082/1372

# ది ఎవిడెన్స్
THE EVIDENCE
డిజిటల్ తెలుగు దినపత్రిక

తేది : 05-12-2025 | శుక్రవారం | సంపుటి : 1 | సంచిక : 15 | ఎడిటర్ : జి.శ్రీనివాసరావు | విశాఖపట్నం | పేజీలు : 4 | వెల : రూ.1/-

## సిరుల తల్లికి భక్తజన నిరాజనం

విశాఖపట్నం, డిసెంబర్ 4, (ది ఎవిడెన్స్) : బురుజుపేట దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవ స్థానంలో నిర్వహిస్తున్న మార్గశిర మాస ఉత్సవాలను మంగళధ్వని వేదమంత్రములతో ఆలయ అర్చకులు వేద పండితులు వైభవంగా నిర్వహిస్తున్నారు.

మార్గశిర మాసం రెండవ గురువారం నాడు స్థానిక శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ ఆలయ ఈవో కె శోభారాణి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు . అనంతరం క్యూ లైన్ లో ఉన్న భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు .

## ఈ నెల 6వ
### రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ విశాఖ రాక

విశాఖపట్నం, డిసెంబర్ 4, (ది ఎవిడెన్స్) : ఈ నెల 6,7వ తేదీలలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ శ్రీ నజీర్ విశాఖపట్నం లో పర్యటించ నున్నారు. ఈ నెల 6వ తేదీన ఉదయం 8.00 గంటలకు వాయు మార్గం ద్వారా విశాఖపట్నం చేరుకొని అక్కడ నుండి నోవాటెల్ కు చేరు కుంటారు.

మధ్యాహ్నం 12.45 గంటలకు నోవాటెల్ నుండి బయలుదేరి మధురవాడ లోని ACA-VDCA క్రికెట్ స్టేడియంకు వెళ్తారు.

# ఢిల్లీ ఎయిర్‌పోర్టులో పుతిన్‌కు ఘన స్వాగతం



- ప్రధాని కారులోనే ఆయన అధికారిక నివాసానికి పుతిన్
- రష్యా అధినేతకు మోదీ ప్రైవేటు విందు.. నేడు ఇరువురి మధ్య చర్చలు
- మరో ఐదు రెజిమెంట్ల ఎస్-400లు, రూపే-మిర్ అనుసంధానం, పౌర అణు సహకారం సహా పలు కీలక ఒప్పందాలపై సంతకాలు
- ఎస్-500లు, ఎస్‌యూ-57 యుద్ధవిమానాల కొనుగోలుపై చర్చ!
- ఇరుదేశాల మధ్య 2030కి 100 బిలియన్ డాలర్ల వాణిజ్యమే లక్ష్యం
- భారత్ 'రక్షణ'కు సహకారం.. రాజ్‌నాథ్‌తో భేటీలో రష్యా రక్షణ మంత్రి

న్యూఢిల్లీ, డిసెంబర్ 4, (ది ఎవిడెన్స్) : రెండు రోజుల పర్యటన నిమిత్తం రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత్‌కు చేరుకున్నారు. గురువారం సాయంత్రం 6.35 గంటలకు ఢిల్లీలోని పాలం ఎయిర్‌పోర్టులో దిగిన పుతిన్‌కు.. ప్రొటోకాల్‌కు భిన్నంగా ప్రధాని నరేంద్రమోదీ సాదర స్వాగతం పలికారు. కళాకారులు సంప్రదాయ నృత్యం చేస్తుండగా.. విమానం దిగిన పుతిన్‌ను ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. సాధారణంగా విదేశీ పర్యటనలకు వెళ్లినప్పుడు తన సొంత కారును మాత్రమే వాడే పుతిన్‌ను.. ప్రధాని మోదీ తన టొయోటా ఫార్చ్యూనర్ కారులో తన అధికారిక నివాసానికి తీసుకెళ్లారు. ఈ విషయాన్ని తెలుపుతూ 'ఎక్స్'లో ఆయన ఒక పోస్టు పెట్టారు. "నా స్నేహితుడు, రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు స్వాగతం పలికినందుకు ఆనందంగా ఉంది. ఈ రాత్రి, రేపు మా ఇద్దరి మధ్య జరిగే సమావేశాల కోసం నేనెంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. భారత్-రష్యా స్నేహం కాలపరీక్షకు నిలిచింది, మన ప్రజలకు అపారమైన మేలు చేకూర్చింది" అని ఆ పోస్టులో పేర్కొన్నారు. ఆ తర్వాత పుతిన్‌కు ఆయన ప్రైవేటు విందు ఇచ్చారు. పుతిన్ రాక సందర్భంగా మోదీ అధికారిక నివాసాన్ని విద్యుద్దీపాలు, పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. పుతిన్‌తోపాటు వచ్చిన బృందంలో ఏడుగురు రష్యన్ మంత్రులు, పెద్ద ఎత్తున వ్యాపారవేత్తలు, రష్యా సెంట్రల్ బ్యాంకు గవర్నర్ ఉన్నారు. కాగా.. శుక్రవారం ఉదయం 11 గంటలకు పుతిన్ రాష్ట్రపతి భవన్‌లో త్రివిధ దళాల గౌరవ వందనాన్ని స్వీకరిస్తారు. 11.30 గంటలకు రాజ్‌ఘాట్‌కు చేరుకుని మహాత్మా గాంధీకి నివాళులు అర్పిస్తారు. 11.50 గంటలకు హైదరాబాద్ హౌస్‌లో మొదలయ్యే ఇండియా-రష్యా 23వ వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పుతిన్-మోదీ పాల్గొననున్నారు.

రెండు గంటలపాటు సాగే ఈ సమావేశంలో.. ఇరుదేశాల మధ్య రక్షణ సంబంధాలను బలోపేతం చేయడం, బయటి ఒత్తిళ్ల నుంచి ఇరుదేశాల వాణిజ్యాన్ని కాపాడడం, పౌర అణు ఇంధన సహకారం, ఎరువుల రంగంలో సహకారం పెంపు, యురేషియన్ ఎకనమిక్ యూనియన్‌తో భారత్ ప్రతిపాదించిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం సహా పలు అంశాలు కీలకంగా చర్చకురానున్నాయి. రష్యా నుంచి భారత్ పెద్ద ఎత్తున ముడిచమురును కొనుగోలు చేస్తున్న నేపథ్యంలో భారీగా పెరిగిపోతున్న వాణిజ్య లోటు గురించి భారత్ ఈ (మిగతా 2వ పేజీలో)

# డీడీవో కార్యాలయాలతో పౌర సేవలు విస్తృతం




చిత్తూరు/అమరావతి, డిసెంబర్ 4, (ది ఎవిడెన్స్) : 'గత ప్రభుత్వ పాలనలో నిస్తేజంగా మారిన పంచాయతీలు ఇకనుంచి స్వతంత్రంగా వ్యవహరించనున్నాయి. స్థానిక సమస్యల పరిష్కారానికి ఆయా కార్యాలయాల చుట్టూ తిరగకుండా పంచాయతీలోనే తీర్మానం చేసుకొని పరిష్కరించుకొనేలా చేస్తున్నాం' అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. చిత్తూరు వేదికగా గురువారం ఆయన రాష్ట్రవ్యాప్తంగా 77 డివిజనల్ డెవల్‌పమెంట్ ఆఫీసర్ (డీడీవో) కార్యాలయాలను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ 'పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల సంస్కరణలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా డీడీవో కార్యాలయాలను ప్రారంభించాం. డీడీవో వ్యవస్థతో పౌర సేవలు విస్తృతమవుతాయి. క్షేత్రస్థాయిలో అభివృద్ధి, సంక్షేమ పథకాల పర్యవేక్షణకు వీలుంటుంది. ప్రభుత్వ ఆదేశాలు వెంటనే క్షేత్రస్థాయిలో అమలు చేసేందుకు ఇవి ఉపయోగపడతాయి' అని పేర్కొన్నారు.

**స్వయం పాలన సంస్థలుగా పంచాయతీలు**

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ఉద్యోగుల ప్రమోషన్ల సమస్యలు తన దృష్టికి వచ్చాయని పవన్ తెలిపారు. 'వీడీవో, ఎంపీడీవోలు అవే హోదాల్లో రిటైరవుతున్నారు. మేం తీసుకున్న (మిగతా 2వ పేజీలో)

## దేవాదాయ శాఖ చట్టంలో
# త్వరలోనే మార్పులు
### మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి



నెల్లూరు, డిసెంబర్ 4, (ది ఎవిడెన్స్) : దేవాదాయ శాఖ చట్టంలో త్వరలోనే మార్పులు వస్తాయని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు. నెల్లూరు జిల్లాలోని బోగోలు మండలం కొండబిట్రగుంటలో రూ.5.38కోట్లతో అభివృద్ధి పనులకి శ్రీకారం చుట్టారు. శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకి మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి, ఎమ్మెల్యే కృష్ణారెడ్డి శంకుస్థాపన చేశారు. స్వామివారిని దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి. ఏపీలో కొండబిట్రగుంట దేవస్థానాన్ని రెండో తిరుమల క్షేత్రంగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. దాతల సహకారంతో ఇప్పటికే రూ.20 కోట్లతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని (మిగతా 2వ పేజీలో)

# 'సేవ్ ఆంధ్రప్రదేశ్' అన్నట్లుగా కూటమి పాలన

**యావత్ భారత్ ఇటువైపు చూడాల్సిన పరిస్థితి**

**దుర్భర స్థితిలో రాష్ట్ర రైతాంగం, లేని ప్రభుత్వ అండ**

**అస్తవ్యస్తమైన విద్యా రంగం, హాస్టళ్లలో దారుణం**

**దాదాపు 30 మంది హాస్టల్ పిల్లల దుర్మరణం**

**మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి విమర్శ**

తాడేపల్లి, డిసెంబర్ 4, (ది ఎవిడెన్స్) : అభినవ ఆంధ్ర: రాష్ట్రంలో పాలన 'సేవ్ ఆంధ్రప్రదేశ్' అన్న రీతిలో సాగుతోంది. ఇండియా ఏపీ వైపు చూడండి అనాల్సిన పరిస్థితిలో పాలన ఉంది. వ్యవసాయం అన్నది 62 శాతం జనాభా ఆధారపడి ఉన్న రంగం. ఏ ప్రభుత్వమైనా వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం ఇస్తుంది. వ్యవసాయాన్ని పండుగగా చేస్తేనే రైతు సంతోషంగా ఉంటాడు. రైతు సంతోషంగా ఉంటేనే, రాష్ట్రం సంతోషంగా ఉంటుంది. రైతు, రైతు కూలీ సంతోషంగా లేకపోతే రాష్ట్రం ఎప్పుడూ ఎదగదు. మా హయాంలో వ్యవసాయం పండుగ కాగా, నేడు దండగలా మార్చారని మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన గురువారం వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.

**ఎక్కడ లేని బిల్డప్. ఇచ్చింది జీరో**

మొంథా తుపాను వచ్చినప్పుడు చంద్రబాబు, ఆయన కుమారుడు, ఆయన దత్తపుత్రుడు.. ముగ్గురూ కలిసి ఆర్టీజీఎస్ కార్యాలయానికి వెళ్లి ఏ రకంగా బిల్డప్ ఇచ్చారో చూశాం. వీళ్లకు తోడు వాళ్ల ఎల్లో మీడియా బిల్డప్ చూస్తే.. ఏకంగా వీళ్లే తుపాన్ పీక పట్టుకుని డైవర్ట్ చేసినట్లుగా బిల్డప్ ఇచ్చారు. వీళ్లు అప్పుడు ఆర్టీజీఎస్‌లో కానీ కూర్చుని ఉండకపోతే ఆ తుపాన్ ఆగేది కాదన్నట్లుగా బిల్డప్ ఇచ్చారు. ఆ తుపాను బీభత్సం, ఆ తర్వాత ప్రభుత్వం స్పందించిన తీరు ఫైనల్‌గా చూస్తే చూస్తే.. తుపాన్ కారణంగా నష్టపోయిన ఏ రైతుకు పైసా సాయం కూడా అందలేదు. దాదాపు 15 లక్షల్లో పంట నష్టం జరిగితే, దాన్ని 4 లక్షల ఎకరాలకు కుదించి చూపారు. చివరకు దానికి పైసా పరిహారం ఇవ్వలేదు.



**రైతులకు అన్ని విధాల నష్టం**

చంద్రబాబు 19 నెలల పాలనలో రాష్ట్రంలో 17 సార్లు ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతులు చాలా నష్టపోయారు. కాబట్టి వారికి 17 సార్లు ప్రభుత్వం నుంచి ఇన్‌పుట్ సబ్సిడీ రావాల్సి ఉంది. అలా దాదాపు రూ.1100 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ బకాయిలు ఉన్నాయి. ఆ డబ్బులు ఇచ్చి ఈ పెద్ద మనిషి పుణ్యం కట్టుకోలేదు. అవి ఇవ్వకపోగా, ఈ పెద్దమనిషి (మిగతా 2వ పేజీలో)

# ఉమ్మడి నెల్లూరు జిల్లాలో కుండపోత వర్షాలు..

నెల్లూరు, డిసెంబర్ 4, (ది ఎవిడెన్స్) : ఉమ్మడి నెల్లూరు జిల్లాలో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. దీంతో స్వర్ణముఖి నదికి వరద పోటెత్తింది. ముఖ్యంగా గూడూరు డివిజన్‌లో ఎడతెరిపిలేని భారీ వర్షాలు కురుస్తున్నాయి. వాకాడు మండలం స్వర్ణముఖి నది బ్యారేజ్‌కి భారీగా వరద నీరు చేరుతోంది. దీంతో ఇరిగేషన్ అధికారులు 13 గేట్లు ఎత్తి వేసి.. 23 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. వాకాడు, కోట మండలాల్లో సముద్రపు అలలు ఎగిసి పడుతున్నాయి. వాకాడు మండలం సముద్ర తీర ప్రాంతాలైన దుగ్గరాజ పట్నం పంచాయతీ- కొండూరు పాలెం మధ్య రోడ్డు పై వరద నీరు పొంగిపొర్లుతోంది. రోడ్డు కోతకు గురికావడంతో వాహన రాకపోకలు నిలిచిపోయాయి. దాదాపు 300 కుటుంబాలు ఉన్న మత్స్యకార గ్రామం కొండూరు పాలెం జలదిగ్బంధంలో చిక్కుకుంది. పంచాయతీ మోటర్ వైర్లు నీట మునిగి పోవడంతో తాగునీరు సరఫరా నిలిచిపోయింది. అయితే, అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అటు, చిల్లకూరు మండలం తిప్పగుంట పాలెం వద్ద కూడా ఇదే పరిస్థితి

### స్వర్ణముఖి నదికి పోటెత్తిన వరద



కనిపిస్తోంది. చెప్తా పై ఉప్పుటేరు వాగు ఉప్పొంగి వరద నీరు ఉదృతంగా ప్రవహిస్తోంది. దీంతో జలదిగ్బందంలో తిప్పగుంట పాలెం వాసులు కొట్టుమిట్టాడుతున్నారు. సైదాపురం మండలంలో కైవల్యా నది కూడా ఉధృతంగా ప్రవహిస్తోంది. తురిమెర్ల వద్ద చెప్తాపై వరదనీరు ప్రవహిస్తోంది. మనుబోలు మండలంలో కండలేరు వాగు సైతం ఉదృతంగా ప్రవహిస్తోంది. బద్వేలు రోడ్డు సమీపంలో ఉన్న సంగమేశ్వరాలయం నీట మునిగింది.

# మహిళల భద్రతలో విశాఖ దేశంలోనే నంబర్ ఒన్

**నారీ రిపోర్ట్ 2025'లో అత్యంత సురక్షిత నగరంగా గుర్తింపు**

**పోలీస్ సంక్షేమం కోసం ఆరోగ్య భీమా పథకం ప్రారంభం**

**హెూం మంత్రి వంగలపూడి అనిత, సీపీ శంఖబ్రత బాగ్చి వెల్లడి**

విశాఖపట్నం: డిసెంబర్ 04 (ది ఎవిడెన్స్): మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న విశాఖపట్నం నగరం దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. 'నారీ రిపోర్ట్ 2025' సర్వేలో విశాఖపట్నం 'మహిళలకు అత్యంత సురక్షిత నగరం'గా జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది. ఢిల్లీలోని నేషనల్ కమిషన్ ఫర్ ఉమెన్ ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా విశాఖ నగర పోలీస్ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హెూం, విపత్తు నిర్వహణ శాఖా మంత్రి వంగలపూడి అనిత, నగర పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి పాల్గొన్నారు.

**పోలీస్ కృషికి దక్కిన గౌరవం:** సీపీ డా. శంఖబ్రత బాగ్చి కార్యక్రమంలో సీపీ డా. శంఖబ్రత బాగ్చి మాట్లాడుతూ, విశాఖ పోలీసులు 24/7 పనిచేసిన కృషి ఫలితమే ఈ గౌరవం అన్నారు. "పోలీసులు అనుక్షణం పని చేస్తున్నారు. శక్తి టీమ్స్ నిరంతర పర్యవేక్షణ, శక్తి యాప్ ద్వారా తక్షణ స్పందన, ముఖ్యంగా డ్రోన్ల వినియోగం భద్రతను బలోపేతం చేశాయి. ఆన్‌లైన్ నేరాల గురించి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఎవరైనా వేధిస్తే, బ్లాక్‌మెయిల్ చేస్తే ధైర్యంగా




ముందుకు రావాలి. మౌనంగా ఉండి డబ్బులు ఇస్తే సమస్య మరింత పెరుగుతుంది. బాధితులు (మిగతా 2వ పేజీలో)

## అక్రమ మద్యం పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు

### 336 మద్యం బాటిళ్లు స్వాదీనం



విశాఖపట్నం: డిసెంబర్ 04 (ది ఎవిడెన్స్): అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిని టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకొని మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్న విషయం గురువారం వెలుగులోకి వచ్చింది. భీమిలి పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా మద్యం తరలిస్తున్నారనే పక్కా సమాచారం టాస్క్ ఫోర్స్ సీఐ భాస్కరరావుకు అందింది. ఈ నేపథ్యంలో సిబ్బందితో ఆయన కొన్ని ప్రదేశాలలో నిఘా పెట్టారు. ఈ క్రమంలో బుధవారం మధ్యాహ్నం చిప్పాడ నుండి గుడివాడ రోడ్డులో ద్విచక్ర వాహనంపై సరగడ శివ సంతోష్ అనే వ్యక్తి ఏడు కేసులు మద్యం (336) బాటిల్స్ పట్టుకుని వెళ్తుండగా గమనించిన టాస్క్ ఫోర్స్ సీఐ భాస్కరరావు తన సిబ్బందితో ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని నుండి 336 మద్యం బాటిల్స్ ను స్వాధీనం చేసుకున్నారు. కేసును టాస్క్ ఫోర్స్ పోలీసులు భీమిలి పోలీసులకు అప్పగించారు.భీమిలి సి.ఐ బి.తిరుమలరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## దేవాదాయ శాఖ చట్టంలో త్వరలోనే మార్పులు

(మొదటి పేజీ తరువాయి)

చెప్పుకొచ్చారు. కావలి నియోజకవర్గంలో దేవస్థానాల అభివృద్ధికి కృషి చేస్తామని వెల్లడించారు. ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ద్వారా అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని వివరించారు. ధూప, దీప, నైవేద్యాల కోసం 73 దేవస్థానాలకి నెలకి రూ.10వేల చొప్పున సహాయం అందజేస్తున్నామని స్పష్టం చేశారు. దాతలు దేవస్థానాలు నిర్మించేటప్పుడు దేవాదాయ శాఖ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి ఆదేశించారు. కొండబిట్రగుంట అభివృద్ధికి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నిధులు కేటాయించారని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. ధ్యాన మందిరానికి రూ.23లక్షలు, రథశాలకు ప్రత్యేక నిధుల మంజూరు చేశారని పేర్కొన్నారు ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి.

## దేవాదాయ శాఖ చట్టంలో త్వరలోనే మార్పులు

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి. ఏపీలో కొండబిట్రగుంట దేవస్థానాన్ని రెండో తిరుమల క్షేత్రంగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. దాతల సహకారంతో ఇప్పటికే రూ.20 కోట్లతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని చెప్పుకొచ్చారు. కావలి నియోజకవర్గంలో దేవస్థానాల అభివృద్ధికి కృషి చేస్తామని వెల్లడించారు. ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ద్వారా అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని వివరించారు. ధూప, దీప, నైవేద్యాల కోసం 73 దేవస్థానాలకి నెలకి రూ.10వేల చొప్పున సహాయం అందజేస్తున్నామని స్పష్టం చేశారు. దాతలు దేవస్థానాలు నిర్మించేటప్పుడు దేవాదాయ శాఖ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి ఆదేశించారు. కొండబిట్రగుంట అభివృద్ధికి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నిధులు కేటాయించారని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. ధ్యాన మందిరానికి రూ.23లక్షలు, రథశాలకు ప్రత్యేక నిధుల మంజూరు చేశారని పేర్కొన్నారు ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి.

## 'సేవ్ ఆంధ్రప్రదేశ్' అన్నట్లుగా కూటమి పాలన

(మొదటి పేజీ తరువాయి)

వచ్చిన వెంటనే రైతులకు అంతకు ముందు వరకు కూడా హక్కుగా ఉన్న ఉచిత పంటల బీమాను రద్దు చేశాడు. మా హాయంలో ఉచిత పంటల బీమా ద్వారా రైతులకు రూ.7,800 వేల కోట్లు పరిహారంగా ఇప్పించాం. ఈరోజు రైతుల పరిస్థితి దారుణంగా ఉంది. ఒక వైపు ఇన్‌పుట్ సబ్సిడీ రాదు. చంద్రబాబు పుణ్యాన ఉచిత పంటల బీమా కూడా లేదు. రాష్ట్రంలో దాదాపు 84 లక్షల మంది రైతుల్లో కేవలం 19 లక్షల మంది మాత్రమే క్రాప్ ఇన్సూరెన్స్ చేసుకున్నారు. ఖరీఫ్ సమయంలో సహజంగా 87 లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేస్తారు. మరి ఈరోజు 19 లక్షల మంది రైతులకే ఇన్సూరెన్స్ సదుపాయం ఉంది. మరి మిగిలిన వారి పరిస్థితి ఏంటి?.

### పథకాలు లేవు. ఏదీ చెప్పడు

చంద్రబాబు ఎప్పుడు ఊకదంపుడు ఉపన్యాసాలు చేస్తారు తప్ప, పంట నష్టపోయిన రైతులకు ఎప్పుడు ఇన్‌ఫుట్ సబ్సిడీ ఇస్తాడో చెప్పడు. పెట్టుబడి సాయం కింద పీఎం కిసాన్ కాక అన్నదాత సుఖీభవ పేరు పెట్టి ఏటా రూ.20 ఇస్తామన్నారు. ఆ మేరకు రెండేళ్లలో రూ.40 వేలు ఇవ్వాల్సి ఉండగా, కేవలం రూ.10 వేలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారు. మిగిలిన రూ.30 వేలు ఇవ్వకుండా మోసం చేశారు. ఇంకా ఇన్‌పుట్ సబ్సిడీ కూడా ఇవ్వడం లేదు. ఉచిత పంటల బీమాను కూడా అమలు చేయడం లేదు.

## మహిళల భద్రతలో విశాఖ దేశంలోనే నంబర్ ఒన్

(మొదటి పేజీ తరువాయి)

ఏ పోలీస్ స్టేషన్‌కైనా రావచ్చు లేదా నేరుగా నా మొబైల్ నంబర్ 7995095799 కు కాల్ చేయవచ్చు. వారి వివరాలు గోప్యంగా ఉంచుతాము" అని సీపీ స్పష్టం చేశారు.

### మహిళా భద్రతే ప్రథమం: హోం మంత్రి వంగలపూడి అనిత

హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ, మహిళా భద్రతే తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని తెలిపారు. రాష్ట్ర ప్రగతికి జీడీపీ మాత్రమే కొలమానం కాదని, ఆ రాష్ట్రంలో మహిళలపై క్రైమ్ రేట్ ఎంత తగ్గిందనేదే అసలు కొలమానమని పేర్కొన్నారు. పోక్సో చట్టాన్ని కఠినంగా అమలు చేస్తున్నామని, గత మూడు నెలల్లోనే అనేక కేసుల్లో నిందితులకు 25 ఏళ్ల వరకు శిక్షలు పడేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. శక్తి యాప్ ద్వారా ఆపదలో ఉన్న మహిళలకు అర్బన్ ఏరియాలో 15 నిమిషాల్లో, రూరల్ ఏరియాలో 10 నిమిషాల్లో పోలీసులు రక్షణ కల్పిస్తున్నారని ఉదాహరణలతో వివరించారు. ఈ ఘనతను సాధించిన పోలీస్ సిబ్బందికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అత్యంత వేగంగా పోక్సో కేసుల దర్యాప్తులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు హోం మంత్రి జ్ఞాపికలు అందజేశారు.

# పోలీసు ఆరోగ్య హెల్త్ సెంటర్ ప్రారంభం

### ప్రారంభించిన హోం మంత్రి








విశాఖపట్నం: డిసెంబర్ 04 (ది ఎవిడెన్స్): పోలీసు సిబ్బంది, వారి కుటుంబాల ఆరోగ్య భద్రత కోసం దేశంలోనే మొట్టమొదటిసారిగా అత్యధిక కవరేజ్ అందించే బృహత్తర పథకం విశాఖ నగరంలో ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోం మరియు విపత్తు నిర్వహణ శాఖా మంత్రి వంగలపూడి అనిత చేతుల మీదుగా నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆధ్వర్యంలో ఈ పోలీస్ ఆరోగ్య భీమా పథకం , 24/7 హెల్త్ అసిస్టెన్స్ సెంటర్"ను నగర పోలీసు కమిషనరేట్ నందు గురువారం ప్రారంభించారు. ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది ఎదుర్కొంటున్న ఆరోగ్య భద్రతా సమస్యలను తాను గుర్తించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఆరోగ్య భద్రత కవరేజ్ చాలడం లేదని, చిన్న వ్యాధులకు కూడా అధిక ఖర్చుల వల్ల అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. పోలీస్ డిపార్ట్‌మెంట్ చేసే సేవలు అత్యంత బాధ్యతాయుతమైనవని కొనియాడారు. దేశంలోనే తొలిసారిగా 15 లక్షల నుంచి 30 లక్షల వరకు హెల్త్ ఇన్సూరెన్స్ కవరేజ్ అందించడం, దానికి తోడు 24ఐ7 మానిటరింగ్ సెల్‌ను ఏర్పాటు చేయడం విశాఖ పోలీస్ కమిషనరేట్‌కు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. చివరగా హోం మంత్రి చేతుల మీదుగా పోలీసు సిబ్బందికి హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులను అందజేశారు. అనంతరం సీపీ మాట్లాడుతూ ఇది కేవలం విధుల సమయంలో మాత్రమే కాక, విధులకు మించిన రక్షణ అందించడానికి రూపొందించిన ఒక ముఖ్యమైన సంక్షేమ కార్యక్రమమన్నారు. పోలీసులు ఎదుర్కొనే ఒత్తిడి, అసమయ భోజనం వంటి సమస్యల కారణంగా అనారోగ్య పరిస్థితుల్లో భారీ ఖర్చులు, అప్పుల భారం పడుతోందని, ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకునే ఈ పథకాన్ని రూపొందించినట్లు తెలిపారు.

### పథకం వివరాలు.

ఈ పథకంలో భాగంగా 55 సంవత్సరాల లోపు వారికి రూ.2 లక్షల నుండి రూ.15 లక్షల వరకు, 55 సంవత్సరాలు పైబడిన వారికి రూ.3 లక్షల నుండి రూ.30 లక్షల వరకు కవరేజ్ లభిస్తుంది. ఇది ప్రతి పోలీస్ ఉద్యోగి భార్య/భర్త , ఇద్దరు పిల్లలు మొత్తం కుటుంబానికి వర్తిస్తుంది. గరిష్ఠ వార్షిక ప్రీమియం ?2,499 కాగా, మొదటి సంవత్సరం ప్రీమియాన్ని సిటీ పోలీస్ విభాగమే పూర్తిగా భరించింది. మొత్తం 2,576 పోలీస్ కుటుంబాలకు చెందిన 10,304 మంది లబ్ధిదారుల కోసం ?46,97,325 ప్రీమియాన్ని సిటీ పోలీస్ చెల్లించింది. క్లెయిమ్‌లు, చికిత్స అప్రూవల్స్ విషయంలో వెంటనే సహాయం అందించడానికి ప్రత్యేకంగా 24/7 పోలీస్ హెల్త్ అసిస్టెన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఈ సెంటర్‌లో ఆరుగురు పి.సి/హెచ్.సి, ఒక ఆర్ఐ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారు. దీని కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ నెంబరు 79950 93606 ను కేటాయించారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి-01 (ఎల్%ఒ% ఓ) వి.ఎన్. మణికంఠ చందోలు, డి.సి.పి-02 (ఎల్%ఒ% ఓ) డి. మేరీ ప్రశాంతి, డి.సి.పి (క్రైమ్స్) లతా మాధురితో పాటు నగర ఏ.డి.సి.పి లు, ఏ.సి.పి లు, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# అడిదం సన్యాసిరాజుకి స్వర నివాళి



భీమిలి, డిసెంబరు 4, (ది ఎవిడెన్స్) :అయ్యప్ప భజన పాటలు పాడడంలో విశేష ఖ్యాతి నొంది,గత సంవత్సరం డిసెంబర్ 3 వ తేది న అయ్యప్ప దీక్షాబద్ధుడై శబరిమల కొండ ఎక్కుతుండగా గుండెపోటుతో అయ్యప్పలో ఐక్యం పొందిన అడిదం సన్యాసిరాజు సంస్మరణ సభ వెల్చేరు కళావేదిక, ఫ్రెండ్స్ అసోసియేషన్ భీమిలి (ఫాబ్),ఎఎస్ఆర్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో వెల్చేరు చంద్రశేఖర్ అధ్యక్షతన బుధవారం రాత్రి నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న అఖిల భారతీయ అయ్యప్పధర్మ ప్రచార జాతీయ కార్యదర్శి గాడు.తాతినాయుడు మాట్లాడుతూ...తనకు ఎంతో సన్నిహితుడైన అడిదం. సన్యాసిరాజు మరణించి ఏడాది కావస్తున్నా ఆయన అయ్యప్ప భక్తులందరి గుండెల్లో నిలచి ఉంటారని అన్నారు.ఉత్తరాంధ్ర జిల్లాలలో అయ్యప్ప భజనలలో అడిదం సన్యాసిరాజు పాట లేని లోటు మరెవరూ భర్తీ చేయలేరని తెలిపారు.మరో అతిథి సత్యసాయి సేవా సమితి చిట్టివలస కన్వీనర్ గొట్టిపల్లి.సత్యనారాయణ మాస్టారు మాట్లాడుతూ... సన్యాసిరాజుతో పాటు ఆయన కుటుంబంతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.నిరంతరం నవ్వుతూ,అందరినీ కలుపుకుపోయే మనస్తత్వం అడిదం సన్యాసిరాజు సొంతమన్నారు.హిందూ ధర్మ పరిరక్షణ సమితి అధ్యక్షుడు మైలపల్లి. షణ్ముఖరావు మాట్లాడుతూ...భీమిలి గ్రామ దేవత శ్రీ నూకలమ్మ తల్లి పై సన్యాసిరాజు ఒక పాటను రచించడంతో పాటు,దానిని స్వరపరచి, గానం చేసి ఆడియో విడుదల చేశారని గుర్తుచేశారు.భీమిలిలో పుట్టి పెరిగి,కళాకారుడిగా స్వయంకృషితో ఎదిగి, ఒక ఆర్కెస్ట్రా బృందాన్ని ఏర్పాటు చేసుకుని,వివిధ ప్రదేశాల్లో సినీ సంగీత విభావరులను నిర్వహించడం చాలా గొప్ప విషయమని కొనియాడారు.ఈ కార్యక్రమాన్ని ఎంతో నిబద్ధతతో నిర్వహించడంలో ప్రముఖ పాత్ర పోషించిన ఫ్రెండ్స్ అసోసియేషన్ భీమిలి (ఫాబ్) సభ్యుడు కాళ్ళ సన్నీ, ముసునూరి సూర్య శ్రీనివాస్ మరియు ఇతర సభ్యులకు, వెల్చేరు కళావేదిక వారికి,అడిదం. సన్యాసిరాజు స్నేహితుడు మునుకుట్ల కోటయ్యకు,సీనియర్ న్యాయవాది పప్పు భరద్వాజ్ కు, సీనియర్ జర్నలిస్ట్ ఎస్.రమణ ప్రసాద్(తంబి) కు అడిదం సన్యాసిరాజు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అందరికీ నిర్వాహకులు అల్పాహారం ఏర్పాటు చేశారు.

# డీడీవో కార్యాలయాలతో పౌర సేవలు విస్తృతం

(మొదటి పేజీ తరువాయి)

ఈ నిర్ణయంతో దాదాపు 10 వేల మందికి ప్రమోషన్లు ఇచ్చి న్యాయం చేశాం' అని తెలిపారు. డిప్యూటీ సీఎం వీడియో కాన్ఫరెన్స్‌ను 77 డీడీవో కార్యాలయాల నుంచి వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రులు అచ్చెన్నాయుడు, ఆనం రామనారాయణరెడ్డి, సవిత, మనోహర్‌తో పవన్ మాట్లాడారు. నర్సీపట్నం డీడీవో కార్యాలయం నుంచి స్పీకర్ అయ్యన్నపాత్రుడు కనిపించేసరికి, 'మీరు వస్తారని అనుకోలేదు' అని పవన్ అన్నారు. దీనికి అయ్యన్న మాట్లాడుతూ డీడీవో వ్యవస్థ బలోపేతం గొప్ప నిర్ణయమన్నారు. టెక్కలి నుంచి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ డీడీవో కార్యాలయాలు మినీ కలెక్టరేట్లుగా మారనున్నాయని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, సంక్షేమాన్ని పర్యవేక్షించడానికి కీలకం కానుందన్నారు. ఆత్మకూరు నుంచి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ 'అన్ని కార్యాలయాలు ఒకే తరహాలో నిర్మించాలి' అన్నారు. పెనుగొండ నుంచి సవిత మాట్లాడుతూ డీడీవో కార్యాలయాలు ప్రత్యేక భవనంలో ఏర్పాటు చేయాలని కోరారు. వీటిపై స్పందించిన పవన్.. 'ప్రస్తుతం ప్రారంభించిన కార్యాలయాలన్నీ ప్రభుత్వ భవనాలేనని, రూ.25 లక్షల నుంచి రూ.35 లక్షల వరకు ఖర్చు చేసి వసతులు కల్పించామని చెప్పారు.

### హడావిడి లేనందుకు సంతోషం

పవన్ పర్యటనలో చిత్తూరు జిల్లా అధికార యంత్రాంగం ఆయన ఆలోచనల్ని పూర్తిస్థాయిలో ఆచరణలో పెట్టింది. అధికారులు, ప్రజాప్రతినిధులు పవన్‌కు బొకేలు ఇవ్వడం, శాలువాలతో సత్కరించడం వంటివి చేయలేదు. ఏ హడావిడి లేనందున సంతోషంగాఉందని వారిని పవన్ అభినందించారు.

### పాడేరు డీడీవోకు అభినందన

పాడేరు డీడీవో జయప్రకాశ్‌తో పవన్ మాట్లాడారు. 'గతంలో అల్లూరి జిల్లాలో పనిచేసి ప్రస్తుతం చిత్తూరు జిల్లా కలెక్టర్‌గా ఉన్న సుమిత్‌కుమార్ 17 వేల ఎకరాల్లో గంజాయి సాగును అరికట్టి, ఉపాధి హామీ పథకం ద్వారా ప్లాంటేషన్ చేయించారు. మీరు దాన్ని కొనసాగిస్తూ 35 వేల ఎకరాలకు తీసుకెళ్లారు. అభినందనీయం' అని కొనియాడారు.

### డీడీవో కార్యాలయాల కేంద్రంగా సరికొత్త పాలన

రాష్ట్రవ్యాప్తంగా 77 డివిజన్లలో డీడీవో కార్యాలయాల ప్రారంభం ఓ సువర్ణాధ్యాయమని ఏపీ పంచాయతీరాజ్ జాయింట్ యాక్షన్ కమిటీ(జేఏసీ) హర్షం వ్యక్తంచేసింది. కూటమి ప్రభుత్వం చొరవతో డివిజన్ స్థాయి పాలన మరింత సమన్వయంతో సాగుతుందని జేఏసీ చైర్మన్ కేఎస్ వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి వైవీడీ ప్రసాద్, డి.వెంకట్రావు, కేఎన్‌వీ ప్రసాదరావు ఆశాభావం వ్యక్తం చేశారు. పంచాయతీరాజ్ శాఖ లక్ష్యాలు సా?ధించేలా ఉద్యోగులు పనిచేయాలని పిలుపునిచ్చారు.

### రాష్ట్రాభివృద్ధికి..కూటమి ఐక్యతే మూలం

చిన్న చిన్న మనస్పర్థలు సహజం: పవన్

కూటమి పార్టీల నేతల ఐక్యతే రాష్ట్రాభివృద్ధికి మూలమని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. గురువారం చిత్తూరులో డీడీవో కార్యాలయాల ప్రారంభోత్సవం అనంతరం కూటమి పార్టీల నేతలతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ 'వర్షించని మేఘం... శ్రమించని మేధావి' ఉన్నా, లేకపోయినా ఒక్కటేనని, కూటమి ప్రభుత్వానికి ఇంత బలం ఉండి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వ్యవస్థల్లో మార్పు తీసుకురాకపోతే మనకు ఎన్ని పదవులున్నా నిష్ప్రయోజనమేనని చెప్పారు. మూడు పార్టీల నాయకులకు విభిన్న భావజాలాలున్నా 'రాష్ట్రం బాగుండాలి-అరాచకాలు ఉండకూడదు' అనే సదుద్దేశంతో ఒకే గొడుగు కిందకు వచ్చి కూటమిగా ఏర్పడ్డామన్నారు. మనలో మనకు చిన్న చిన్న కమ్యూనికేషన్ గ్యాప్స్, మనస్పర్థలు ఉండడం సహజమేనని, ఒకచోట కూర్చుని మాట్లాడుకుంటే అన్ని సమస్యలూ పరిష్కారమవుతాయని సూచించారు. వైసీపీ పాలనలో దిగజారిన వ్యవస్థలను తిరిగి నిలబెడుతున్నామని చెప్పారు. నాలుగు సార్లు సీఎంగా పనిచేసిన చంద్రబాబునే రాష్ట్రంలో ఒక నియోజకవర్గంలో అడుగు పెట్టనివ్వబోమంటూ వైసీపీ పాలకులు మాట్లాడారని.. పంచాయతీ ఎన్నికలను ఏకగ్రీవం చేయడానికి భయపెట్టారని గుర్తుచేశారు. చిత్తూరు జిల్లాకే తలమానికమైన శేషాచలం అడవులను అడ్డగోలుగా దోచేశారని, అలాంటి వాళ్లను మనం నిలువరించాలన్నారు. అవినీతిని అరికట్టి బలహీనుల గొంతుగా మారాలని పిలుపిచ్చారు. నిస్సహాయులైన వ్యక్తులకు అండగా నిలవడమే నాయకుడి లక్షణమన్నారు. ఏ వ్యక్తికైనా పదవి అనేది బాధ్యత తప్ప అలంకారంగా మారకూడదని చెప్పారు. 'జనసేన నాయకుల ముఖ్య లక్ష్యం సమాజంలో కోల్పోయిన ధైర్యాన్ని నింపడమే. కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తనూ గుర్తుపెట్టుకుని వారికి తగిన గుర్తింపు ఇస్తాం. (

# 87వ వార్డ్ పరిధిలో ముఖ్య మంత్రి సహాయానిది అందజేత

**ముఖ్య అతిథులుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం (జగన్).**



గాజువాక , డిసెంబరు 4, (ది ఎవిడెన్స్) : గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధిలో గవరవీధి ప్రాంతానికి చెందిన కాండ్రేగుల శ్రీనివాసరావుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాథం (జగన్) పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ నిరుపేదల ఆరోగ్యానికి భరోసాగా సిఎం సహాయనిది అండగా నిలుస్తుందని అందులో భాగంగా గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యానికి గురై చికిత్స పొందిన కాండ్రేగుల శ్రీనివాసరావు కు 41048/- రూపాయల చెక్కును అందజేయడం జరిగిందని. రాష్ట్ర అధ్యక్షులు గాజువాక నియోజకవర్గం శాసనసభ్యులు పల్లా శ్రీనివాస్ రావు గారు ప్రత్యేక శ్రద్ధతో సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసి ఆమోదం పొందేలా చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ బొట్టా ప్రకాష్, బెల్లంకొండ రాజన్ రాజు,ప్రగడ దానయ్య, కల్లేపల్లి శ్రీనివాస్ వర్మ,ఆనంద్ కుమార్, కడుపుట్ల శ్రీను, గండేపల్లి రాము . బలిరెడ్డి మూర్తి.తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులు, ఏయూటిడి మానవత్వం:
# వీధుల్లోని నిరాశ్రయులకు రెస్క్యూ




ఆశీల మెట్ట, డిసెంబరు 4, (ది ఎవిడెన్స్) :రోజు రోజుకు చలి ఉధృతం అవుతున్న ఈ సమయంలో మిషన్ జ్యోతిర్గమయ క్యాంపెయిన్ కొనసాగుతూ నిరాశ్రయులకు స్వాంతన చేకూరుస్తుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు నగర వీధుల్లో సంచరిస్తున్న 17 మంది అత్యంత దయనీయమైన స్థితిలో ఉన్న మానసిక రోగులను కంట్రోల్ రూం పోలీసులు మరియు ఏయూటిడి సిబ్బంది కలిసి రెస్క్యూ చేసి జీవియంసి టి.యస్.ఆర్ కాంప్లెక్స్ షెల్టర్ హెూం కి తరలించారు. ముగ్గురు మహిళలతో పాటు 14 మంది పురుషులను రెండు షెల్టర్లలో వేర్వేరుగా ఆశ్రయం కల్పించి, స్నానం చేయించి, మంచి దుస్తులు ఇచ్చి ఆహారం ఏర్పాటు చేశారు. ఈ రెస్క్యూలో కంట్రోల్ రూం ఎస్.ఐ ప్రసాద్, కానిస్టేబుళ్లు జగదీష్, కిరణ్ ప్రతాప్ మరియు షెల్టర్ మేనేజర్ జ్యోతిర్మయి, కేర్ టేకర్లు శ్రీనివాస్, రాజేష్ పాల్గొన్నారు.

# శోభలా మెగా పీటీఎం నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్**



అనకాపల్లి, డిసెంబరు 4, (ది ఎవిడెన్స్) :జిల్లాలో ఈ నెల ఐదు న అన్ని యాజమాన్యాలకు చెందిన అన్ని విద్యాసంస్థ ల్లో నిర్వహించనున్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా సమావేశం (మెగా పీటీఎం) ను ఒక సంక్రాంతి శోభలా, సాంప్రదాయ బద్ధమైన ఒక పండుగ వాతా వరణంలో నిర్వహించాలని అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ కోరారు. శుక్రవారం జిల్లాలోని అన్ని విద్యాసంస్థల్లో తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో మెగా సమావేశం (మెగా పీటీఎం) జరగనున్నందున ఏర్పాట్లపై సమీక్షించి, బుధవారం ప్రకటన విడుదల చేశారు. విద్యా సంస్థల్లో ముందుస్తు ఏర్పాట్లన్నీ చేసుకోవాలన్నారు. పాఠశాలలు, ప్రాంగణాలు, తరగతి గదులు పరిశుభ్రం చేసుకోవాలన్నారు. పాఠశాల, తరగతి గదులు ఆకర్షణీయంగా ఉంచుకోవాలన్నారు. సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా పాఠశాలలు, కళాశాలలు కనిపించాలన్నారు. తల్లిదండ్రులందరికీ ముందుగా ఆహ్వాన పత్రికలు అందజేయాలన్నారు. వారంతా తప్పనిసరిగా హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రాజకీయాలకతీతంగా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. గ్రామానికి సంబంధించిన ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, దాతలు, పూర్వ విద్యార్థులు, సమాజం లో ఉన్నత స్థాయిలోఉన్న విద్యావంతులను ఆహ్వానించాలన్నారు. తల్లిదండ్రులు అందర్నీ ప్రేమగా ఆహ్వానించి, ఆతిథ్యం అందజేయా లన్నారు. నిబంధన ప్రకారం షెడ్యూల్ లో ఇచ్చిన విధంగా పక్కాగా అన్ని పాఠశాలల్లో కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ప్రతీ అంశాన్ని నమోదు చేయాలన్నారు. ఏర్పాట్లను ముందుగా జిల్లా, డివిజన్, మండల, పట్టణ స్థాయిల్లోని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమ ఏర్పాట్లలో అన్ని ప్రభుత్వ శాఖల ప్రతినిధులను భాగస్వాములు చేయాలన్నారు. విద్యాసంస్థలు వాటి పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రమైన వాతావరణం తీసుకురావాలన్నారు. విద్యార్థుల ప్రతిభ, వారిలో ఉన్న సామర్థ్యాలను ప్రదర్శించాలన్నారు. తల్లిదండ్రులకు వారి పిల్లల విద్యా స్థాయి, వారిలో ఉన్న ప్రతిభను చూపించి వారి భవిష్యత్తుకి భరోసా ఇచ్చే విధంగా కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. తల్లిదండ్రుల అభిప్రాయాలు, సూచనలు, సలహాలు తీసుకోవాలన్నారు. అలాగే వారికి విద్యాభివృద్ధి, పాఠశాల అభివృద్ధికి తీసుకున్న, తీసుకుంటున్న చర్యలను వారికి వివరించాలన్నారు. ప్రభుత్వపరంగా విద్యాశాఖలో వచ్చిన ముఖ్యమైన మార్పు, అభివృద్ధి ని వారికి వివరించాలన్నారు. స్వచ్ఛందంగా వచ్చిన దాతల సహకారం ను కూడా తీసుకోవాలన్నారు. ఆ రోజు మెనూ ప్రకారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరూ కలిసి సహ పంక్తి భోజనాలు చేయాలన్నారు. మెగా పీటీఎం నిర్వహణలో జిల్లాకు ఒక మంచి పేరు తీసుకురావడానికి అందరూ కృషి చేయాలన్నారు. ఎటువంటి లోపాలు, ఆరోపణలు లేకుండా చూసుకోవాలన్నారు. విద్యాశాఖ, అన్ని యాజమాన్యాలు, అనుబంధ విభాగాల ప్రతినిధులు అంతా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమానంతరం అధికారులు వీటిని పూర్తిస్థాయిలో సమీక్షించాలన్నారు. ఎప్పటికప్పుడు


# తవ్వారు... వదిలేశారు! దుర్గానగర్‌లో రోడ్డు కష్టాలు.





సీతమ్మ ధార, డిసెంబరు 4, (ది ఎవిడెన్స్) :హెచ్.బి కోలనిదుర్గానగర్ లో 107 సచివాలయం పరిధిలో అసెలే 5 అడుగుల సందు వీధిరోడ్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్ లైన్ కోసం తవ్వి పైప్ లు వేసి మట్టితొ కప్పి నేటికీ సుమారు 6 నెలలు కావస్తున్న నేటి కి రోడ్డు వేయకుండా వదిలి వేయటం వలన వృద్దులు వాహనాదారులు పడిపోయి గాయాలు పాలు అవుతున్నప్పటికీ కనీసం స్థానిక నాయకులు గాని జీవీఎంసీ అధికారులు గాని పట్టించుకోపోవటం వలన స్థానిక వాసులు ఆవేదన చెందుతున్నారు ఇప్పకైనా స్థానిక కార్పొరేటర్ స్పందించి జీవీఎంసీ అధికారులు దృష్టికి తీసుకెళ్లి సమస్య ని పరిష్కరించాలని కోరుతున్నారు.

## అగనంపూడి లో ఘనంగా జరిగిన
# శ్రీ దత్తాత్రేయ జయంతి వేడుకలు



అగనంపూడి, డిసెంబరు 4, (ది ఎవిడెన్స్) : అగనంపూడి లో శ్రీ శిరిడి సాయిబాబా మందిరములో శ్రీ దత్తాత్రేయ జయంతి సందర్భంగా ఆలయం అంగరంగంగా వైభవంగా అలంకరణ చేసి ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ కొయ్య వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ దత్తాత్రేయుడు త్రిమూర్తులు అంటే బ్రహ్మ విష్ణు పరమేశ్వరుల అంశాలతో జన్మించిన అవతారమూర్తిని స్వామి వారి ఆశీస్సులు అందరికీ కలగాలని అన్నారు. ఏ డి సి చైర్మన్ బలరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ నిస్వార్థత సత్యము మరియు ధర్మం మార్గములో నడిచిన వారిపై దైవ కృప ఎప్పుడూ ఉంటుందని శ్రీ దత్తాత్రేయుడు మానవాళికి బోధించారు. శ్రీ దత్తాత్రేయ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీ షిరిడి సాయి మందిరం కమిటీ కార్యదర్శి ధర్మాల వ్యాసశర్మ సభ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో స్థానిక పెద్దలు దొడ్డిదేముడు, గుదే గజేంద్ర, పి రామారావు, రవి,రాజు శ్రీమతి దొడ్డి సింహాచలం, శ్రీమతి గంతకోరు సత్యవతి మరియు అగనంపూడి పరిసర ప్రాంతాల నుండి భక్తులు విశేషంగా పాల్గొన్నారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో అన్న ప్రసాదం పంపిణీ చేయడం జరిగినది.

# భవిత కేంద్రంలో దివ్యాంగుల దినోత్సవం



పరవాడ మండలం, డిసెంబరు 4, (ది ఎవిడెన్స్) : పరవాడ మండలంలోని భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవంను పరవాడ మండల విద్యాశాఖ అధికారి-1 శ్రీమతి దివాకర్ గారు, మండల విద్యా శాఖ అధికారి-2 శ్రీమతి సాయి శైలజ గారు,ప్రాధమిక పాఠశాల హెచ్. ఎం.రాము నాయుడు గారు, ప్రత్యేక ఉపాధ్యాయులు T. కుమారి,G. శ్రీనివాస్ సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని దివ్యాంగలు ఆటల పోటీలు నిర్వహించి గెలిచిన పిల్లలకు గిఫ్ట్ ను మండల విద్యాశాఖ అధికారులు, చేతుల మీదుగా దివ్యాంగ పిల్లలకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో Meo - 2 సాయి శైలజ గారు దివ్యాంగ పిల్లలు చాలా అద్భుతమైనటువంటి వారుగా తయారవ్వాలంటే వారు భవిత కేంద్రానికి వచ్చిప్రత్యేకమైన శిక్షణ పొందడం వలన వారి మనోవికాసం వికసిస్తుంది అని, పిల్లలను ప్రతిరోజు భవిత కేంద్రానికి పంపించాలని అన్నారు. దివ్యాంగుల సేవయే విశ్వ మానవ సేవ అని కొనియాడారు. మండల విద్యాశాఖ అధికారి -1దివాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ కల్పించిన సౌకర్యాలని ఉపయోగించుకొని పిల్లలను భవితా కేంద్రానికి పంపించి వాళ్ళ సర్వతోముఖాభివృద్ధికి తల్లిదండ్రులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దివ్యాంగ విద్యార్థులు వారి తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. దీనిలో భాగంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని డిసెంబర్ 3 బుధవారం ఎన్ టి పి సి పరవాడ నందు భవిత దివ్యాంగులకు ఉచిత ఉపకరణములుహీరింగ్ ఎయిడ్స్, సిపి స్టాండ్స్, వీల్ చైర్,ఎం ఆర్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి చీఫ్ గెస్ట్ ఎన్ టి పి సి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అండ్ హెచ్.ఓ. పి శ్రీ సమీర్ శర్మ చేతుల మీదగా దివ్యాంగులకు ఉపకరణములు అందించటం జరిగింది . అలాగే భోజన వసతి కూడా కల్పించడం జరిగింది . ఈ కార్యక్రమానికి దివ్యాంగులు వారి తల్లిదండ్రులు భవిత ఉపాధ్యాయులు టి. కుమారి జి. శ్రీనివాసరావు పాల్గొనడం జరిగింది.

# 60 అడుగులు చేస్తే స్వచ్ఛందంగా మేమే ఇస్తాం

**తగరపువలసవ్యాపారస్తులు**





తగరపువలస, డిసెంబరు 4, (ది ఎవిడెన్స్) : స్థానిక చిట్టీవలస శ్రీ లక్ష్మి శ్రీనివాస కల్యాణమండపం లో గురువారం జీవీఎంసీ జోన్ 1 పరిధిలో భీమిలి నుండి తగరపువలస రోడ్డు 80 అడుగుల విషయము పై వ్యాపారస్తులతో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ విషయం పై వ్యాపారస్తులు 60 అడుగులు అయితే స్వచ్ఛందంగా మేమే ఇచ్చేస్తామని చేప్పారు. విశాఖపట్నం జీవీఎంసీ వెంకటేశ్వర రావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో భీమిలి జోనల్ కమీషనర్ అయ్యప్ప నాయుడు, ఏసీపీ రామకృష్ణ రావు , లాయర్ శ్రీనివాసరావు, రంగూరి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఏ యూ లో విద్యార్థులు విలవిల : కాంగ్రెస్




విశాఖపట్నం, డిసెంబరు 4, (ది ఎవిడెన్స్) : కాంగ్రెస్ పార్టీ విశాఖ తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ ప్రియాంక దండి అధ్యక్షతన ఏఐసీసీ జాతీయ అధికార ప్రతినిధి సునీల్ అహిరా ఆంధ్ర విశ్వవిద్యాలయంలో పలు చోట్ల పర్యటించారు. యూనివర్సిటీలో ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రీడింగ్ రూమ్ లో విద్యార్థులతో ఆయన మాట్లాడారు, విద్యార్థుల తమ గోడును ఆయనతో విన్నవించున్నారు, రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేయట్లేదని, ఏళ్ల తరబడి నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తునామని మా వయసు అయిపోతే మేము అర్హత కోల్పోతామని మా కలలు కలలుగానే మిగిలిపోతాయని, మా తల్లిదండ్రులు కూలి పనులు చేసుకొని మమల్ని చదివిస్తున్నారని, మాకు ఉద్యోగాలు రాకపోతే వారికి గుండే కోత మిగిలిపోతుందని ఆవేదన వ్యక్తం చేసారు, మా సమస్యల పై పోరాడమని వారు విజ్ఞప్తి చేసారు. యూనివర్సిటీలో సదుపాయాలుతో క్లినిక్ లేకపోవడం, ఆక్సిజన్ సిలిండర్ లేకపోవడం యూనివర్సిటీ యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల ఒక విద్యార్థి మరణం జరిగిందని పలువురు విద్యార్థులు చెప్పారు, దేశంలో అన్ని విశ్వవిద్యాలయాలలో విద్యార్థి సంఘం ఎన్నికలు జరుగుతున్న మన రాష్ట్రంలో ఆంక్షలు విధించడం దుర్మార్గమని, విద్యార్థి సంఘం నాయకులు ఉంటే యూనివర్సిటీలో సమస్యల పై పలువురు విద్యార్థులు తెలిపారు.కార్యక్రమంలో పీసీసీ ఉపాధ్యక్షులు వేగి వెంకటేష్, పీసీసీ ప్రధాన కార్యదర్శులు మార్టిన్ లూథెర్, అమర్ జహన్ బైగ్, పీసీసీ స్పోర్ట్స్ సెల్ చైర్మన్ కమలాకర్, డీసీసీ కోఆర్డినేటర్ ఎల్ ఎన్ హాసిని వర్మ, జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ మొహమ్మద్ ఆలీ, సీనియర్ నాయకులు చిన్నబాబు, డా విజయ్ చంద్రా, దక్షిణ నియోజకవర్గ ఇంచార్జ్ కే వి సూర్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి గౌతమ్, సీనియర్ నాయకులు ఉమ్మిడి భాస్కర్, కాకినాడ చిన్నబాబు,అప్పారావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రోహిత్ శర్మ కీలక నిర్ణయం



టీమిండియా వెటరన్ స్టార్ రోహిత్ శర్మ కీలక నిర్ణయం? తీసుకున్నట్లు తెలుస్తుంది. దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్ ముగిసిన తర్వాత దేశవాలీ టీ20 టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ ఆడాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. తన దేశవాలీ జట్టు ముంబై తరపున నాకౌట్ మ్యాచ్‌ల్లో ఆడేందుకు హిట్‌మ్యాన్ సమ్మతం వ్యక్తం చేశాడట. లో ముంబై నాలుగు వరుస విజయాలతో దూసుకుపోతూ నాకౌట్స్‌కు చేరువైంది. ఇప్పటికే స్టార్ క్రికెటర్లతో పటిష్టంగా ఉన్న ముంబైకి హిట్‌మ్యాన్ తోడైతే వారిని ఆపడం దాదాపుగా అసాధ్యం. ఈ టోర్నీలో ముంబై డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలో ఉంది. గత సీజన్లో శ్రేయస్ అయ్యర్ ముంబైకి టైటిల్ అందించాడు. ప్రస్తుత ముంబై జట్టులో భారత టీ20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ సహా అజింక్య రహానే, ఆయుశ్ మాత్రే, సర్ఫరాజ్ ఖాన్, శివమ్ దూబే, శార్దూల్ ఠాకూర్ లాంటి టీమిండియా స్టార్లు ఉన్నారు. వీరికి రోహిత్ శర్మ కలిస్తే ఇంకేమైనా ఉందా..? ఈ సీజన్‌లో ముంబై ఆటగాళ్లంతా సూపర్ ఫామ్‌లో ఉన్నారు. కుర్ర ఓపెనర్ మాత్రే వరుసగా రెండో సెంచరీలు బాది జోష్‌లో ఉండగా.. సర్ఫరాజ్ ఖాన్ కూడా తాజాగా ఓ మెరుపు సెంచరీ చేశాడు. ఇటీవలే శార్దూల్ ఠాకూర్ ఐదు వికెట్ల ప్రదర్శనతో మెరిశాడు. ఇదిలా ఉంటే, టెస్ట్‌లకు, టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించి వన్డేల్లో మాత్రమే కొనసాగుతున్న రోహిత్ శర్మ.. 38 ఏళ్ల లేటు వయసులోనూ ఈ ఫార్మాట్‌లో చెలరేగిపోతున్నారు. ఇటీవల ఆస్ట్రేలియా పర్యటనలో సెంచరీ, హాఫ్ సెంచరీతో దుమ్మురేపిన హిట్‌మ్యాన్.. ప్రస్తుతం? సౌతాఫ్రికాతో జరుగుతున్న సిరీస్‌లో ఓ హాఫ్ సెంచరీతో పర్వాలేదనిపించాడు. సౌతాఫ్రికాతో మూడో వన్డే డిసెంబర్ 6 విశాఖ వేదికగా జరుగనుంది. సిరీస్ విషయానికొస్తే.. నిన్న జరిగిన రెండో వన్డేలో భారత్ భారీ స్కోర్ చేసిన ఓటమిపాలైంది. రుతురాజ్, కోహ్లి సెంచరీలు వృధా అయ్యాయి. దక్షిణాఫ్రికా బ్యాటర్లు అసమానమైన పోరాటపటిమ కనబర్చి భారత్ నిర్దేశించిన 359 పరుగుల లక్ష్యాన్ని ఊదేశారు. అంతకుముందు తొలి వన్డేలో భారత్ విజయం? సాధించింది. ప్రస్తుతం సిరీస్ 1-1తో సమంగా ఉంది.

## రుతు, విరాట్ అద్భుతం

## ఆ రెండే కొంపముంచాయి: కేఎల్ రాహుల్

రాయ్‌పూర్ వేదికగా సౌతాఫ్రికాతో నిన్న (డిసెంబర్ 3) జరిగిన వన్డే మ్యాచ్‌లో భారత్ 4 వికెట్ల తేడాతో పరాజయంపాలైంది. రుతురాజ్ గైక్వాడ్, విరాట్ కోహ్లి అద్భుత సెంచరీలతో చెలరేగి భారీ స్కోర్ అందించినా, టీమిండియా దాన్ని కాపాడుకోవడంలో విఫలమైంది. సౌతాఫ్రికా బ్యాటర్లు అసమాన పోరాటపటిమ కనబర్చి 359 పరుగుల అతి భారీ లక్ష్యాన్ని పెద్దగా కష్టపడకుండానే ఛేదించారు. మార్క్రమ్ బాధ్యతాయుతమైన సెంచరీ, బ్రెవిస్ మెరుపులు, భారత బౌలర్లు, ఫీల్డర్ల తప్పిదాలు సౌతాఫ్రికా గెలుపుకు కారణమయ్యాయి.




గెలుస్తామనుకున్న మ్యాచ్‌లో ఓడటంపై టీమిండియా తాత్కాలిక కెప్టెన్ కేఎల్ రాహుల్ స్పందిస్తూ ఒకింత భావోద్వేగానికి లోనయ్యాడు. అతడి మాటల్లోనే..“ఇలాంటి ఓటమిని జీర్ణించుకోవడం కష్టం. వరుసగా రెండు టాస్‌లు కోల్పోవడం దురదృష్టకరం. ఈ విషయంలో నన్ను నేను నిందించుకుంటా. రెండో ఇన్నింగ్స్‌లో బౌలింగ్ చేయడం ఎంత కష్టమో, తడి బంతితో బౌలర్లకు ఎదురయ్యే ఇబ్బందులు ఎలా ఉంటాయో మరోసారి బయటపడ్డాయి. అంపైర్లు బంతి మార్చినా, డ్యూ ప్రభావం తగ్గలేదు. మరో 20%-%25 పరుగులు చేసుంటే బౌలర్లకు కాస్త కుషన్ దొరికేది. వారు శక్తి మేరకు పోరాడినా, ఫీల్డింగ్‌లో కొన్ని తప్పిదాలు జరిగాయి. మొత్తంగా టాస్, డ్యూ కొంపముంచాయి. రుతురాజ్ ఆడిన ఇన్నింగ్స్ అందరినీ ఆకట్టుకుంది. అతడు స్పిన్నర్లను అద్భుతంగా ఎదుర్కొన్నాడు. హాఫ్ సెంచరీ తర్వాత టెంపో పెంచి జట్టుకు అదనపు పరుగులు అందించాడు. విరాట్ గురించి కొత్తగా చెప్పాల్సిందేమీ లేదు. 53వ సారి తన పని తాను చేసుకుపోయాడు. లోయరార్డర్ బ్యాటర్లు ఇంకొంచెం ఎక్కువ కాంట్రిబ్యూట్ చేసి, రెండు మూడు బౌండరీలు కొట్టుంటే ఆ 20 పరుగులు కూడా వచ్చేవి. నేను బ్యాటింగ్ ఆర్డర్‌లో ముందుకు (ఐదో స్థానం) రావడం సందర్భానుసారంగా తీసుకున్న నిర్ణయం.

## మంచు హీరో నెక్స్ట్ ప్లాన్ ఏంటి..?

రిజల్ట్ ఏదైనా సరే కన్నప్ప సినిమాతో మంచు విష్ణు చేసిన సందడి తెలిసిందే. ఆ సినిమా కమర్షియల్ లెక్కలు పక్కన పెడితే మంచు హీరో ప్రయత్నానికి రెస్పాన్స్ బాగానే వచ్చింది. చాలా రోజుల తర్వాత తన మీద ఒక అటెన్షన్ వచ్చేలా చేసుకున్నాడు మంచు విష్ణు. అందుకే కన్నప్ప తర్వాత విష్ణు చేసే సినిమాపై అందరి దృష్టి ఉంది. సినిమాలు వరుసగా ఫ్లాప్ అవుతున్నా కూడా మంచు విష్ణు తన ప్రయత్నాలు చేస్తూ వచ్చాడు.


**శ్రీను వైట్లతో ఢీ సీక్వెల్..**

మోసగాళ్లు, జిన్నా సినిమాల తర్వాత మంచు విష్ణు కన్నప్పతో జోష్ తెచ్చుకున్నాడు. ఇక నెక్స్ట్ ఆయన చేసే సినిమా కోసం ఆడియన్స్ ఆసక్తిగా ఉన్నారు. అసలైతే శ్రీను వైట్లతో ఢీ సీక్వెల్ చేయాలన్న ఆలోచన ఉన్నా ఎందుకో అది సెట్స్ మీదకు వెళ్లట్లేదు. ప్రాజెక్ట్ అనౌన్స్ చేసి మరీ పక్కన పెట్టారు. ఐతే కన్నప్ప ఇచ్చిన పుష్ తో తప్పకుండా మంచు విష్ణు నెక్స్ట్ అటెంప్ట్ కూడా బెటర్ అనిపించేలా ఉంటుందని అనిపిస్తుంది. వరుస ఫ్లాపులతో కెరీర్ లో వెనకపడ్డ మంచు విష్ణు కన్నప్పతో బజ్ తెచ్చాడు. అందుకే ఇప్పుడు మళ్లీ కెరీర్ తొలినాళ్లలో ఎలా అయితే కథల వేట చేశాడో అలా కథల కోసం సర్చ్ చేస్తున్నాడట. తన ఇమేక్ కి తగినట్టుగా కామెడీ, యాక్షన్, ఎంటర్టైనర్ ఇలా ఏదైనా చేసేద్దాం అన్న ఉత్సాహంతో ఉన్నాడట మంచు విష్ణు. మోహన్ బాబు కూడా నాని ది ప్యారడైజ్ లో..ఓ విధంగా మంచు విష్ణుకి ఇప్పుడు మంచి అవకాశమని చెప్పొచ్చు. యువ హీరోలు కూడా డిఫరెంట్ కథలతో కొత్త కొత్త ప్రయత్నాలు చేస్తున్నారు. కన్నప్పతో మంచు విష్ణు ప్రయత్నాన్ని మెచ్చుకున్న ఆడియన్స్ ఈ టైంలోనే ఇంకా ఎక్స్ పెరిమెంట్ కథలు చేస్తే తిరిగి కంబ్యాక్ ఇచ్చే ఛాన్స్ ఉంటుందని అంటున్నారు. మరి మంచు హీరో ఆ ప్రయత్నాలు కొనసాగిస్తాడా లేదా అన్నది చూడాలి. మంచు విష్ణు నెక్స్ట్ సినిమాకు కాంబినేషన్ అనౌన్స్ మెంట్ తోనే మంచి క్రేజ్ ఉంటుంది. సో అందుకే మంచు హీరో కూడా ఈసారి కమర్షియల్ గా కూడా అదరగొట్టే సినిమా చేయాలని చూస్తున్నాడు. మరి ఫైనల్ గా మంచు విష్ణు ఓకే చెప్పే డైరెక్టర్ ఎవరవుతారన్నది చూడాలి. ఓ పక్క మోహన్ బాబు కూడా నాని ది ప్యారడైజ్ లో విలన్ గా చేస్తున్నాడు.



### చరిత్ర సృష్టించిన

# మిచెల్ స్టార్క్



ఆసీస్ స్పీడ్ గన్ మిచెల్ స్టార్క్ చరిత్ర సృష్టించాడు. టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక వికెట్లు తీసిన లెఫ్ట్ ఆర్మ్ పేసర్‌గా పాకిస్తాన్ దిగ్గజం వసీం అక్రమ్ రికార్డును బద్దలు కొట్టాడు. యాషెస్ సిరీస్ రెండో టెస్ట్ తొలి రోజు ఇది జరిగింది. హ్యారీ బ్రూక్ వికెట్ తీయడంతో స్టార్క్ ఖాతాలో ఈ రికార్డు వచ్చి చేరింది. వసీం అక్రమ్ 104 టెస్ట్‌ల్లో 414 వికెట్లు తీయగా.. స్టార్క్ 102వ టెస్ట్‌లోనే ఈ ఘనత సాధించాడు.

టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక వికెట్లు తీసిన లెఫ్ట్ ఆర్మ్ పేసర్లు (టాప్-5)

స్టార్క్-415లి
వసీం అక్రమ్-414
చమింద వాస్-355
బౌల్ట్-317
జహీర్ ఖాన్-311

మ్యాచ్ విషయానికొస్తే.. బ్రిస్బేన్‌లోని గబ్బా వేదికగా ఇవాళే మొదలైన మ్యాచ్‌లో ఇంగ్లండ్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. వారి ఈ సంతోషాన్ని స్టార్క్ ఎంతో సేపు మిగిల్చలేదు. ఓపెనర్ బెన్ డకెట్, అదే స్కోర్ వద్ద (5) వన్ డౌన్ బ్యాటర్ ఓలీ పోప్‌ను డకౌట్ చేశాడు. అనంతరం కొద్ది గ్యాప్ ఇచ్చి హ్యారీ బ్రూక్‌ను (31) పెవిలియన్‌కు పంపాడు. 42 ఓవర్ల తర్వాత ఇంగ్లండ్ స్కోర్ 182/4గా ఉంది. డకెట్, పోప్, క్రాలే, బ్రూక్ ఔట్ కాగా.. జో రూట్ (65), కెప్టెన్ బెన్ స్టోక్స్ (4) క్రీజ్‌లో ఉన్నారు. స్టార్క్ 3 వికెట్లు తీయగా.. మైఖేల్ నెసర్ ఓ వికెట్ దక్కించుకున్నాడు. స్టార్క్ నిప్పులు చెరగడంతో 5 పరుగులకే 2 వికెట్లు కోల్పోయిన ఇంగ్లండ్ ఆతర్వాత కుదురుకుంది. రూట్, క్రాలే అద్భుతమైన భాగస్వామ్యాన్ని నెలకొల్పి మూడో వికెట్‌కు 117 పరుగులు జోడించారు. క్రాలే 76 పరుగుల వద్ద ఉండగా నెసర్ అద్భుతమైన బంతితో క్రాలే వికెట్ తీశాడు. అనంతరం రూట్‌తో జత కలిసిన బ్రూక్ కాసేపు పోరాడాడు. నాలుగో వికెట్‌కు వీరిద్దరు 54 పరుగులు జోడించారు. ఈ దశలో మరోసారి బంతినందుకున్న స్టార్క్ బ్రూక్‌ను బోల్తా కొట్టించి, ఇంగ్లండ్‌ను మరోసారి కష్టాల్లోకి నెట్టేశాడు. రూట్, స్టోక్స్ ఇంగ్లండ్‌ను గౌరవప్రదమైన స్కోర్ దిశగా తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. కాగా, 5 మ్యాచ్‌ల ఈ సిరీస్‌లోని తొలి మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే.

## నా సక్సెస్ సీక్రెట్ అదే - రష్మిక

సినీ ఇండస్ట్రీలో ఒక హీరోయిన్ లేదా ఒక హీరో సక్సెస్ అయ్యారు అంటే వారి సక్సెస్ సీక్రెట్ ఏంటో తెలుసుకోవడానికి అభిమానులే కాదు.. తోటి సెలబ్రిటీలు కూడా తెగ ఆసక్తి కనబరుస్తూ ఉంటారు. అయితే చాలామంది సెలబ్రిటీలు తమ సక్సెస్ సీక్రెట్ బయట పెట్టడానికి పెద్దగా ఇంట్రెస్ట్ చూపించరు. కానీ ఇక్కడ నేషనల్ క్రష్ రష్మిక మాత్రం తన సక్సెస్ సీక్రెట్ ఏంటో చెప్పి అందరిని ఆశ్చర్య పరిచింది. అంతేకాదు ఈమె చెప్పిన విధానం బట్టి చూస్తే సెలబ్రిటీలు కూడా ఇలాగే ఆలోచిస్తే.. ఇండియన్ బాక్సాఫీస్ ఎప్పుడూ కలెక్షన్స్ తో కళకళలాడుతుంటుంది అంటూ కూడా నెటిజన్స్ కామెంట్లు చేస్తున్నారు. మరి రష్మిక తన సక్సెస్ సీక్రెట్ గురించి ఏం చెప్పింది అనే విషయం ఇప్పుడు చూద్దాం. రష్మిక మందన్న ఛలో సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. మొదటి సినిమాతోనే తన అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకున్న ఈమె.. అతి తక్కువ సమయంలోనే స్టార్ హీరోల సరసన నటించే అవకాశాన్ని దక్కించుకుంది. ముఖ్యంగా మహేష్ బాబు హీరోగా వచ్చిన సరిలేరు నీకెవ్వరు సినిమాతో ఓవర్ నైట్ లోనే స్టార్ అయిపోయింది రష్మిక. ఆ తర్వాత పలు చిత్రాలలో నటించిన ఈమె పుష్ప సినిమాతో పాన్ ఇండియా హీరోయిన్ గా పేరు దక్కించుకుంది. తర్వాత వచ్చిన పుష్ప 2, యానిమల్, ఛావా, కుబేర, థామా, సికందర్, ది గర్ల్ ఫ్రెండ్ అంటూ వరుసగా సినిమాలు చేసి ఈ చిత్రాలతో భారీ విజయాలను తన ఖాతాలో వేసుకుంది ఈ ముద్దుగుమ్మ. ఒక చిత్రం తర్వాత మరో చిత్రంతో ఇండియన్ బాక్సాఫీస్ వద్ద సుమారుగా నాలుగువేల కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టి ఏ స్టార్ హీరో సాధించని ఘనతను సాధించి రికార్డులు సృష్టించింది. దీంతో రష్మికకి అదృష్టం బాగా కలిసి వచ్చిందని అందరూ అనుకుంటుండగా.. తాజాగా తాను ఈ రేంజ్ లో సక్సెస్ అందుకోవడానికి గల కారణంపై స్పందించింది రష్మిక. వరుస విజయాల గురించి రష్మిక మాట్లాడుతూ..” హద్దులు పెట్టుకోకుండా అన్ని రకాల పాత్రలలో నటించాలని నేను ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తలోనే నిర్ణయం తీసుకున్నాను. ఈ నిర్ణయం కారణంగానే నేను వైవిధ్యమైన పాత్రలలో నటించగలుగుతున్నాను. ప్రజలు మనల్ని అర్థం చేసుకోవాలంటే కొంత సమయం పడుతుంది. అప్పటివరకు ఎదురుచూడక తప్పదు. కానీ చేసే ప్రతి పాత్ర కూడా ప్రేక్షకుడిని మెప్పించగలగాలి. అప్పుడే మనం ఊహించిన సక్సెస్ మన ఇంటి తలుపు తడుతుంది” అంటూ రష్మిక చెప్పుకొచ్చింది. ప్రస్తుతం రష్మిక చేసిన ఈ కామెంట్లు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. అంతేకాదు హద్దులు పెట్టుకొని కొన్ని పాత్రలకే పరిమితమైన హీరోయిన్స్ కి రష్మిక కామెంట్స్ మేలుకొలుపుగా ఉన్నాయి అని నెటిజన్స్ కూడా కామెంట్లు చేస్తున్నారు. రష్మిక సినిమాల విషయానికి వస్తే.. ఇటీవలే ది గర్ల్ ఫ్రెండ్ సినిమాతో మంచి విజయాన్ని అందుకున్న ఈమె ఇప్పుడు మైసా , రెయిన్బో వంటి చిత్రాలలో నటిస్తోంది. అలాగే వెంకీ కుడుముల దర్శకత్వంలో కూడా ఒక అవకాశం దక్కించుకున్నట్లు సమాచారం.



# ఇండస్ట్రీలో విషాదం.. లెజెండ్రీ నిర్మాత కన్నుమూత!

గత కొన్ని సంవత్సరాలుగా వయోభారంతో.. పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న శరవణన్ నేడు తెల్లవారుజామున చెన్నైలోనే ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించారు. చిత్ర పరిశ్రమలో వరుస విషాదాలు అభిమానులను తీవ్ర కలవరపాటుకు గురి చేస్తున్నాయి. కొంతమంది అనారోగ్య సమస్యలతో మరణిస్తే.. మరికొంతమంది వృద్ధాప్య సమస్యలతో తుది శ్వాస విడుస్తున్నారు. ఇప్పుడు మరొక లెజెండ్రీ నిర్మాత వయోభారరీత్యా కన్నుమూశారు. దాదాపు 300కు పైగా చిత్రాలను తన నిర్మాణ సంస్థ ద్వారా ప్రేక్షకులకు అందించి, భారీ విజయాన్ని సొంతం చేసుకున్న ఏవీఎం ప్రొడక్షన్స్ నిర్మాణ సంస్థ అధినేత ఏవీఎమ్ శరవణన్ తుది శ్వాస విడిచారు. గత కొన్ని సంవత్సరాలుగా వయోభారంతో.. పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న శరవణన్ నేడు తెల్లవారుజామున చెన్నైలోనే ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించారు. ప్రస్తుతం ఆయన వయసు 85 సంవత్సరాలు. శరవణన్ మరణంతో తమిళ్, తెలుగు చిత్ర పరిశ్రమలలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పలు సినీ ఇండస్ట్రీలకు చెందిన ప్రముఖులు ఆయనకు నివాళులు అర్పిస్తున్నారు. శరవణన్ విషయానికి వస్తే.. అగ్ర నిర్మాతగా పేరు సొంతం చేసుకున్న ఈయన.. దక్షిణాది సినీ పరిశ్రమలోనే మొదటి అగ్ర నిర్మాణ సంస్థలలో ఒకటిగా తన ఏవీఎం ప్రొడక్షన్ సంస్థను తీర్చిదిద్దారు. ఇకపోతే ఈయన ఎవరో కాదు ఏవీఎం స్టూడియోస్, ఏవీఎం ప్రొడక్షన్స్ అధినేత, ప్రముఖ దర్శకుడు, నిర్మాత ఏవి మెయ్యప్పన్ చెట్టియార్ తనయుడే. తండ్రి బాటలోనే తండ్రి తదనంతరం ఏవీఎం సంస్థ బాధ్యతలను తీసుకొని ముందుకు నడిపిస్తున్నారు. ఎన్నో సంవత్సరాలుగా సినిమా ఇండస్ట్రీలో నిర్మాతగా కొనసాగుతున్న ఈయన. దాదాపు 300కు పైగా చిత్రాలను తెలుగు, తమిళ్, హిందీ, కన్నడ బెంగాలీ, మలయాళం, సింహళ భాషలలో నిర్మించి భారీ పాపులారిటీ సొంతం చేసుకున్నారు. ఇకపోతే ఎన్నో చిత్రాలకు నిర్మాతగా వ్యవహరించిన శరవణన్.. ముఖ్యంగా తెలుగులో జెమిని, ఆ ఒక్కటి అడక్కు, లీడర్, బామ్మ మాట బంగారు బాట, ఎవరైనా ఎప్పుడైనా లాంటి సూపర్ హిట్ చిత్రాలకు నిర్మాతగా వ్యవహరించారు. ఇక అలాగే తమిళంలో మెరుపు కలలు, అయాన్, శివాజీ వంటి చిత్రాలకు నిర్మాతగా పనిచేశారు. ఏదేమైనా ఒక లెజెండ్రీ నిర్మాత వయోభారరీత్యా స్వర్గస్తులవడంతో అభిమానులు, సినీ సెలెబ్రిటీలు జీర్ణించుకోలేకపోతున్నారు. పలువురు సెలబ్రిటీలు, అభిమానులు ఆయన మరణానికి సంతాపం తెలియజేస్తూ .. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నారు. ఏవీఎం శరవణన్ వారసుల విషయానికి వస్తే.. ప్రముఖ సినిమా నిర్మాత ఏవీఎం గుహన్ తండ్రి. ఈయన చెన్నైలో ఏవీఎం స్టూడియోస్ కి యజమానిగా వ్యవహరిస్తున్నారు. ఏవీఎం శరవణన్ నిర్మాతగా రెండు ఫిలింఫేర్ అవార్డులను దక్షిణాది సినీ పరిశ్రమలో గెలుచుకున్నారు. 1986లో మద్రాసు షెరీఫ్ గా కూడా పనిచేశారు ఏవీఎం శరవణన్. ఇక్కడ మరో అద్భుతమైన విషయం ఏమిటంటే.. సూపర్ స్టార్ రజినీకాంత్, సూపర్ స్టార్ శివాజీ గణేషన్ వంటి దిగ్గజ నటులను ఇండస్ట్రీకి పరిచయం చేసిన ఘనత కూడా ఈయనదే కావడం గమనార్హం.



Published By : G. Srinivasa Rao. Printed by Harsha Vardhana. J at The Evidence Press, 4-72-4, Second Floor, Shalom House, Beach Road, Lawsons Bay Colony, Visakhapatnam - 530017,A.P, INDIA. T/AP/2025/1017/2082/1372. Contact : +91 9966850202, +91 9885485277.
epaper.theevidencetelugu.in, theevidencedhinapathrika@gmail.com